

## పసుపు బోర్డు ప్రకటించిన నరేంద్ర మోడీకి ఎంపీ అరవింద్ పాలాభిషేకం

బోధన్ టౌన్: ఆదివారం భారత ప్రధాని నరేంద్రర్ మోడీ తెలంగాణ రాష్ట్రనికి పసుపు బోర్డు ప్రకటించిన ఈ శుభ సందర్భంగా ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్ వద్ద బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రర్ మోడీ మరియు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అభినందనలు తెలియజేస్తూ పాలభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి , వడ్డి మోహన్ రెడ్డి , జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బోధన్ నియోజకవర్గ ప్రభారీ రాంచరణ్ యాదవ్ , వివిధ మండలాల అధ్యక్షులు మనోహర్, సరిన్, ప్రవీణ్, ఇంద్రకరణ్, కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు



## బిఆర్ఎస్ పార్టీ వీడి 50 మంది బిజెపిలకు చేరిక

బర్ధిపుర్ : బోధన్ మండలంలోని బర్ధిపుర్ గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు పిరాజీ, ప్రభు, వెంకట్, వాసు,పవన్,లక్ష్మన్, గంగారాం, నవీన్ కుమార్,శివ,సాయిలు 50 మంది పెద్దలు యువకులు BRS పార్టీకి రాజీనామా చేసి అధిక సంఖ్యలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (MPR) , వడ్డి మోహన్ రెడ్డి అడ్లురి శ్రీనివాస్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ ప్రభారీ రాంచరణ్ యాదవ్ గారు, రఘు వీర రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వినర్ శ్రీధర్, బోధన్ మండల అధ్యక్షులు మనోహర్, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, శివరాజ్, ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు లచప్ప సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 3వ తేదీ జరుగనున్న ప్రధాన మంత్రి నరేంద్రర్ మోడీ బహిరంగ సభ గురించి సన్నాహక సమావేశం



నవీపేట్ద: హనుమాన్ ఫారం వద్ద నిజామాబాద్లో 3వ తేదీ జరుగనున్న ప్రధాన మంత్రి నరేంద్రర్ మోడీ బహిరంగ సభ గురించి నవీపేట్ మండల శాఖ ఆధ్వర్యంల సన్నాహక సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి , బోధన్ నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్ రావు దేశ్ పాండే, రఘు వీర రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బోధన్ నియోజకవర్గ ప్రభారీ రాంచరణ్ యాదవ్ , నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్ , జిల్లా అధికార ప్రతినిధి కరణ్ రెడ్డి, ఎంపీటీసీ రాధ, ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్చ్ లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఏకశిలా పార్క్‌లో స్వచ్ఛ భరత్ కార్యక్రమం



హన్మకొండ ( వాయిస్ టుడే): ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పార్కు నందు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించనైనది . ఈ కార్యక్రమానికి స్థానిక 30 వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్ , ఇంటర్నేషనల్ వాకర్స్ డిస్టిక్ గవర్నర్ చింతం సారంగపాణి, తడక కుమార్ స్వామి , పచ్చిమట్ల ఎల్లా గౌడ్, ఏకశిలా పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చాడ దశరథ రామిరెడ్డి అసోసియేషన్ బాధ్యులు పడాల సోమయ్య , వంగ రాజిరెడ్డి, బొద్దిరెడ్డి రాజిరెడ్డి , కూరాకుల భారతి అరుణ రెడ్డి సుమతి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బాధ్యులు యాదగిరి, బిల్లా రాజి రెడ్డి,షేక్ మీరావలి మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఏకశిలా పార్కు వాకింగ్ ట్రాక్ మరియు పార్కు పరిసర ప్రాంతాలను చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించచరు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోమల మాట్లాడుతూ పార్క్ లోని పాడైపోయిన జిమ్ పరికరాలు మరియు పిల్లల ఆట వస్తువులను కార్పొరేషన్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే రిపేర్ చేయించడం జరుగుతుందని, పార్క్ కాంపౌండ్ వెంబడి దుర్వాసన వెదజల్లుతున్న డస్ట్ బిన్ లను తీసి వేయించి ఆయా పరిసరాలను శుభ్రం చేయించడం జరుగుతుందని తెలిపినారు.వాకర్స్ ఇంటర్నేషనల్ బాధ్యులు మాట్లాడుతూన నడవండి- నడిపించండి నినాదంతో ప్రతి ఒక్కరూ వాకింగ్, యోగాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా ఈ సందర్భంగా అందరిని కోరడమైనది.

## 75 వసంతాలు పూర్తి చేసుకున్న వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

వరంగల్: ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే,విప్ వినయ్ భాస్కర్, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు అతిథిలకు శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకాలు అందజేశారు కార్యక్రమం ఆధ్యాంతం సాంస్కృతిక కార్యక్రమాలతో రంజింప చేశారు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌పై అతిధులువారి వారి అభిప్రాయాలు వెల్లడించారు,



# అట్టహాసంగా మున్నూరు కాపు బలం బలగం





వరంగల్ జిల్లా బ్యూరో: హనుమకొండ హంటర్ రోడ్ లోని విష్ణుప్రియ గార్డెన్స్ లో మున్నురు కాపు బలం బలగం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కార్యక్రమ కో-ఆర్డినేటర్ పుప్పల రజనీకాంత్ హనుమకొండ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొత్త దశరథం పటేల్ , వరంగల్ జిల్లా అధ్యక్షులు మందా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులంతా ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. రాష్ట్రంలో జనాభా ప్రాతిపాదికన అధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపు కులస్థులంతా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగాలని వారు కోరారు. మున్నూరు కాపులు అన్ని కులాలతో సన్నితంగా ఉంటారని, పోటీ తత్వంతో పనిచేస్తారని అన్నారు. వ్యవసాయ రంగంలో మున్నూరు కాపు ప్రజల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజంలో తమ కులం తో పాటు అన్ని కులాల వారి అభ్యున్నతి గురించి ఆలోచించే గొప్ప మనస్తత్వం మున్నూరు కాపు కులస్తులదని అని అన్నారు.

## నేను రాజకీయం చేస్తే వేరేలా ఉంటుంది సీతక్క



ములుగు( వాయిస్ టుడే) ఎటునాగారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సీతక్క పాల్గొని ములుగు నియోజకవర్గంలో నేను ఇంతవరకు రాజకీయం చేయలేదు రాజకీయం చేయదలుచుకుంటే వేరే విధంగా ఉంటుంది అని అన్నారు దళిత బంధు, గృహలక్ష్మిలో అర్హులకు న్యాయం జరగలేదని మండిపడ్డారు బిఆర్ఎస్ నాయకులు కావాలని తనపై వివక్ష చూపుతున్నారు. నేను న్యాయం జరగాలని కోర్టుకు వెళ్తే చిల్లర రాజకీయాలు అంటున్నారు.

## దళితుల అభ్యున్నతి కోసమే దళితబందు పథకం.

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..ఎంపి పసునూరి దయాకర్..**



పరకాల (వాయిస్ టుడే)దళిత కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధించడం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకం ప్రవేశపెట్టారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంపి పసునూరి దయాకర్ గారు అన్నారు.ఆదివారం దామెర మండలంలోని ఏ.ఎన్.ఆర్. గార్డెన్స్ లో నియోజకవర్గంలోని దళితబంధు లబ్ధిదారుల అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ దళితులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి దళిత బంధు పథకం ద్వారా పది లక్షల రూపాయలు కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు.ఎన్నో నైపుణ్యాలు వారిలో ఉన్న ఆర్థిక సమస్యలతో ముందుకురాలేని వారికి దళితబందు పథకం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయ్యేలా యూనిట్లను ఎంచులుకోవాలని సూచించారు.మనం ఎంచుకున్న యూనిట్ ద్వారా మన కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా ఉండాలని సూచించారు. దళిత పథకం రాని వారెవ్వరూ నిరాశ పడవద్దని,విడతల వారీగా అందరికీ అందజేయడం జరుగుతుందన్నారు.దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ అని తెలిపారు.గతంలో నియోజకవర్గానికి 100 కుటుంబాలను ఎంచుకొని వారికి అండగా నిలవడం జరిగిందని తెలిపారు.నేడు అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,దళితబంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ వరంగల్ ను స్వచ్ఛ నగరంగా తీర్చుదిద్దుదాం :: మేయర్ గుండు సుధారాణి

గ్రేటర్ వరంగల్, అక్టోబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) అందరి భాగస్వామ్యం తో గ్రేటర్ వరంగల్ ను స్వచ్ఛ నగరంగా తీర్చు దిద్దుతామని మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ఆదివారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వార్షిక స్వచ్ఛతా హి సేవా 2023, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 మరియు సఫాయిమిత్ర సురక్ష శివిర్ లో భాగంగా ఆదివారం ఉదయం భద్రకాళి దేవస్థానం నందు ఉదయం 10నుండి భద్రకాళి దేవస్థానంలో నుండి భద్రకాళి ప్రధాన ముఖ ద్వారం మెయిన్ రోడ్ వరకు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, స్థానికి కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్ , అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా సభ్యులు తదితరులతో కలసి గ్రేటర్ నగర మేయర్ గుండు సుధారాణి పారిశుద్ధ్య కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చెత్తను నిర్మూలించడంలో మేము సైతం అంటూ ప్రతి ఒక్కరు భాగ్యసాములై స్వచ్ఛ వరంగల్ నగరంగా తీర్చిదిద్దుటకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మహాత్మా గాంధీజీ ఆశయాల మేరకు ఈరోజు ఏక్ తారీకో ఏక్ గంట ఏ గంట ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

## పంట నష్ట పరిహారం (ఇన్పుట్ సబ్సిడీ) చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట: ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 22 నుంచి ఏప్రిల్ 27వ తేదీ మధ్యలో పలు దఫాలుగా కురిసిన గాలి వాన వడగండ్లతో అకాల వర్షాల కారణంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. పంటలు చేతికొచ్చే దశలో అప్పటి వర్షాలు తీవ్ర నష్టాన్ని కలుగజేసిన తీరును అర్థం చేసుకొని, రైతులకు భరోసా కల్పించేందుకు స్వయంగా సీఎం కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి, ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ఆరోజే ఎకరాకు పదివేల చొప్పున పరిహారం అందజేస్తామని చెప్పారు. అదే హామీ నేడు చెక్కుల రూపంలో మీ చేతికి అందుతున్నాయి. రైతు కృంగిపోయిన ప్రతీ సారి చేయూతనిస్తూ, భరోసా నింపుతున్న కెసీఆర్ ని సాయం పొందిన చేతులు నిండు మనస్సుతో మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. రైతుకు ఏ కష్టం వచ్చినా కొండంత అండగా కేసీఆర్ ఉండగా తమకు ఎలాంటి ఇబ్బందులూ రావనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు.

# వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**

హనుమకొండ (వాయిస్ టు డే): అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ జెండా ఊపి చేయూత వాహనం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వయో వృద్ధులు అపార జ్ఞాన సంపన్నులని, వారి ఆలోచనా విధానం, సలహాలు సూచనలు పాటిస్తే భవిష్యత్ దిశా నిర్దేశించుకోవచ్చని అన్నారు, అయితే కాలానుగుణ మార్పులు, అనారోగ్య సమస్యల మూలంగా కన్న పిల్లలు పట్టించుకోకపోవడంతో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారని, కన్న పిల్లలే లోకంగా భావించి వారి ప్రయోజనాలకోసం తిని తినక వారిని ప్రయోజకులను చేసాకా వారిని పట్టించుకొకపోవడం బాధాకరమని అన్నారు.

అయితే సమస్యలు ఉన్నవారు తన క్యాంపు కార్యాలయానికి రావాల్సిన పని లేదని, ఒక్క ఫోన్ చేస్తే తానే ప్రత్యక్షంగా వయో వృద్ధుల చెంతకు చేరి వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు, వారి కోరిక ప్రకారం వయో వృద్ధులను యాదగిరి గుట్ట తో పాటు పలు పుణ్యక్షేత్రాలతో పాటు, కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు పంపించి వారి మానసిక ఆనందాన్ని పెంపొందించానని, వారు కోరుకున్నట్లు ప్రభుత్వ కార్యాలయాలలో వారికి జయశంకర్ పెన్షనర్ హెల్ప్ డెస్క్ లాంటి సదుపాయాలు కోసం ప్రభుత్వం నుండి తగు



సహకారం అందించానని అన్నారు.

ఈ సందర్భంగా హాజరైన వయో వృద్ధుల సంఘం ప్రతినిధులను గౌరవించి వారికి ధన్యవాదాలు తెలియచేసారు,

అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన అభినందన సభా కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు పాలనాధికారి మహేందర్ జీ మాట్లాడుతూ వయో వృద్ధులకు చట్టపరమైన సలహాలు, సూచనలు,మరియు సమాచారం ఇచ్చుటకు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా వృద్ధమిత్ర పైలట్ కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని,అదేవిధంగా వయో వృద్ధుల అత్యవసర పరిస్థతుల్లో సేవలు అందించుటకు చేయూత అంబులెన్స్ ఏర్పాటు శుభపరిణామమని అన్నారు.

వయో వృద్ధుల సౌకర్యార్థం తల్లితండ్రుల పోషణ మరియు సంరక్షనార్థం వారి సమస్యలు పరిష్కారం కోసం www.tscmms.chh.gov.in అను వెబ్సైట్ ద్వారా తమ సమస్య తెలిపి పరిష్కారం పొందవచ్చని అన్నారు.

రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ముఖ్యంగా వయో వృద్ధులు అందరూ తమ ఓటును వినియోగించుకొని సమర్థవంతమైన, సమస్యలపై అవగాహన ఉన్న, విద్యావంతుడైన వ్యక్తి కి ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటునందించాలని అన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలకు పైబడిన వయో వృద్ధులను సన్మానించడం జరిగింది.

కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో ఎల్ రమేష్, పరిశ్రమల జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కే అనితా రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ జీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎఫార్వో రవి క్రిష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెరాల యుగెందర్, దామెర నర్సయ్య, పీఎల్ఎన్ రావు, మరియు ప్రొఫెసర్ విజయ లక్ష్మి, డీఐఓ డాక్టర్ గీతా లక్ష్మి ,సిడిపివో భాగ్యలక్ష్మి , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు